నిండుకున్న పౌష్టికాహారం

- అంగన్‌వాడీ కేంద్రాలకు సరఫరా కాని గుడ్లు, పప్పు
- పక్క సెంటర్లలో అప్పు తెస్తున్న నిర్వాహకులు
- పెద్దగంగారంలో ఆయానే అన్నింటికీ దిక్కు

పెద్దగంగారంలో చిన్నారులతో ఆయా నర్సమ్మ

పెద్దగంగారంలో ఖాళీగా ఉన్న కోడిగుడ్ల ట్రే

వాజేడు, డిసెంబర్ 18 : మండలంలోని చంద్రుపట్ల 1, 2, పెద్దగంగారం, టేకులగూడెం తదితర అంగన్‌వాడీ కేంద్రాల్లో పౌష్టిక ఆహారం నిండుకుంది. అంగన్‌వాడీ కేంద్రాలకు ఈ నెలలో సక్రమంగా పప్పు, కోడిగుడ్లు సరఫరా కాకపోవడంతో కొన్ని కేంద్రా ల్లో పక్క కేంద్రాల నుంచి అప్పుగా తీసుకొచ్చి పెట్టాల్సిన పరిస్థితి నెలకొంది. చంద్రుపట్ల అంగన్‌వాడీ కేంద్రం-1లో బియ్యం తోపాటు పప్పు ఇప్పటి వరకు సరఫరా కాకపోవడంతో పక్క సెంటర్ నుంచి బియ్యం తీసుకొచ్చి పెడుతున్నట్లు అంగన్‌వాడీ టీచర్ విజయనిర్మల తెలిపారు. పెద్దగంగారం అంగన్‌వాడీ టీచర్ బదిలీపై వెళ్లడంతో ఇక్కడి విద్యార్థులకు ఆయమ్మే అన్నీ తానై వండిపెడుతున్నది. ఇక్కడ పప్పుతోపాటు కోడిగుడ్లు సైతం రాలేదని ఆయా ఆలం నర్సమ్మ తెలిపింది. టేకులగూడెం అంగన్‌వాడీ కేంద్రం పిచ్చిమొక్కలు పెరిగి శిథిలావస్థకు చేరడంతో పాఠశాలలోని ఒక గదిలో నిర్వహణ కొనసాగుతున్నది. ఇక్కడ సైతం కోడిగుడ్లు, పప్పు సరఫరా కాలేదు. మండలవ్యాప్తంగా చాలా కేంద్రాల్లో ఇదే పరిస్థితి నెలకొనడంతో చిన్నారులు, తల్లులు, గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం అందని ద్రాక్షగా మారింది. ఈ విషయంపై వెంకటాపురం ఐసీడీఎస్ సీడీపీవో ధనలక్ష్మిని 'నమస్తే తెలంగాణ' ఫోన్లో వివరణ కోరగా అంగన్‌వాడీ నిర్వాహకులు ఇండెంట్ సకాలంలో పెడితే పౌష్టికాహారం సకాలంలో అందుతుందన్నారు. రెండు నెలలకోసారి పప్పు సరఫరా అవుతుందన్నారు. అక్టోబర్ నెలలో అక్టోబర్, నవంబర్ నెలలకు సంబంధించి వచ్చిందని, ఈ నెల ఇంకా పప్పు అంగన్‌వాడీ కేంద్రాలకు సరఫరా కాలేదన్నారు. గుడ్లు 15రోజులకోసారి వస్తాయని, ఉన్నతాధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లి సరఫరా అయ్యేలా చూస్తానన్నారు.

పరిసరాల పరిశీలన ద్వారా సైన్స్‌ను అభ్యసించాలి

భూపాలపల్లి రూరల్, డిసెంబర్ 18 : విద్యార్థులు ప్రాథమిక స్థాయి నుంచి సైన్స్‌ను పరిసరాల పరిశీలన ద్వారా అభ్యసించాలని భూపాలపల్లి ఎంఈవో దేవానాయక్ అన్నారు. బుధవారం జిల్లా స్థాయి బయాలజీ టాలెంట్ టెస్ట్ భూపాలపల్లి ఉన్నత పాఠశాలలో టీబీఎస్‌ఎఫ్ అధ్యక్షుడు బీ ప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా జిల్లా సీఎంవో సామల రమేశ్, భూపాలపల్లి ఎంఈవో దేవానాయక్, జిల్లా సైన్స్ అధికారి బర్ల స్వామి హాజరయ్యారు. తెలంగాణ బయోలాజికల్ సైన్స్ ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ మాట్లాడుతూ జిల్లా స్థాయిలో ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థులు ఈనెల 28న జరగనున్న రాష్ట్రస్థాయి టాలెంట్ టెస్ట్‌లో పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో ఎస్ కుమారస్వామి, కుర్రి శ్రీనివాస్, హెచ్ఎం లక్ష్మీప్రసన్న, మామిడి సురేశ్, హెచ్ సమ్మయ్య, సునీల్, సంపత్‌కుమార్, రాజు, కుమారస్వామి, సేవానాయక్, కరుణశ్రీ, సువర్ణ, సతీశ్‌రెడ్డి పాల్గొన్నారు.

టిప్పర్ల పట్టివేత : నలుగురిపై కేసు నమోదు

నమస్తే కథనానికి స్పందన

టేకుమట్ల, డిసెంబర్ 18 : జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని కలికోటపల్లి మానేరు వాగు ఒడ్డున ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను డంప్ చేసిన టిప్పర్లను మంగళవారం రాత్రి పోలీసులు పట్టుకున్నారు. ఈ నెల 15న 'నమస్తే తెలంగాణ'లో 'తోడేస్తున్నారు.. నిబంధనలకు పాతరేసి ఇసుక రవాణా' శీర్షికతో ప్రచురితమైన కథనానికి రెవెన్యూ, పోలీసు అధికారులు స్పందించారు. మంగళవారం రాత్రి ఇసుక డంప్ చేసిన ప్రాంతానికి వెళ్లగా అక్కడ నాలుగు టిప్పర్లు, ఇద్దరు డ్రైవర్లున్నారు. ఇక్కడికి ఎందుకు వచ్చిరని వారిని ప్రశ్నించగా డంప్ చేసిన ఇసుకను తీసుకురమ్మని తమ ఓనర్లు పంపారని తెలిపారు. అనుమతి పత్రాలు ఏవని అడుగగా చూపించకపోవడంతో రెండు టిప్పర్లు, డ్రైవర్లను పోలీస్ స్టేషన్‌కు తీసుకొచ్చి విచారించారు. మరో రెండు టిప్పర్లను డ్రైవర్లు లేకపోవడంతో డంప్ వద్దే ఉంచినట్లు పోలీసులు తెలిపారు. కాగా, రెవెన్యూ రికార్డ్ అసిస్టెంట్ సొత్కు రాజు ఫిర్యాదు మేరకు టిప్పర్ల డ్రైవర్లు, ఓనర్లు అయిన పెద్దపల్లి జిల్లా బసంత్‌నగర్‌కి చెందిన బత్తుల రాములు, దారంగుల వంశీ, దండుగుల రవి, పెద్దపల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండలం తారుపల్లికి చెందిన మరో ఓనర్ సూరం అజయ్ కుమార్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై ప్రసాద్ తెలిపారు. టిప్పర్లను పట్టుకున్న వారిలో పోలీసు హెడ్ కానిస్టేబుల్ మల్లన్న, కానిస్టేబుల్ మహేందర్, రెవెన్యూ సిబ్బంది సొత్కు రాజు, గోక పృథ్వీరాజ్, బట్టల కుమార్ ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

I, **KARRA PRAVEENA** (New Name) Previously called **DEEPIKA MUDUGANTI** (Old Name), R/o H.No. 1-9-1273/54/1, Sri Rama Rao Colony, Subedari, Hanumakonda Dist., T.G., India and Solemnly declare.
NTW-000

PASSPORT MISSING

I, **Kothagattu Mounika D/o Kothagattu Lingaiah,** R/o H.No. 1-8-393, Balasamudram, Hanamkonda, Hanumakonda Dist. Warangal. I lost my Passport. **Passport No. S7660577** While Travelling in Auto from Adalath Centre to Collectorate Office on my personal work, so if found Please let me know Contact Number:
8106265735

సెప్టిక్ ట్యాంక్ క్లినర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-326503

PLOTS FOR SALE

★80% బ్యాంకు లోన్‌తో వరంగల్ హైవే ఆనుకొని గేటెడ్ కమ్యూనిటీ DTCP అప్రూవ్డ్ ప్లాట్స్, కంప్లీట్ CC రోడ్స్, ఎల్జిసిటీ, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, వాటర్ ట్యాంక్‌తో. సంప్రః 8109994456.
NT-326623

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
అతి తక్కువ ఖర్చు
అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563 9182777961
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

ఇందిరమ్మ ఇండ్ల సర్వే సజావుగా నిర్వహించాలి

- భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ
- మహదేవపూర్‌లో సర్వే ప్రక్రియపై తనిఖీ
- దసలిపట్టు పరిశ్రమపై ఆరా
- సమస్యలు వివరించిన రైతులు

మహదేవపూర్‌లో ఇందిరమ్మ ఇండ్ల సర్వే తీరును పరిశీలిస్తున్న కలెక్టర్

మహదేవపూర్, డిసెంబర్ 18 : ఇందిరమ్మ ఇండ్ల సర్వే ప్రక్రియ సజావుగా నిర్వహించాలని కలెక్టర్ రాహుల్‌శర్మ అధికారులను ఆదేశించారు. బుధవారం మండల కేంద్రంలో జరుగుతున్న ఇండ్ల సర్వే తీరును ఆయన తనిఖీ చేశారు. సర్వే సిబ్బంది ఇంటింటికీ వెళ్లి సర్వే సిబ్బందికి కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అర్హులైన వారి వివరాలు పక్కాగా నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. సర్వేలో ఏ ఒక్కరి వివరాలు మిస్ కావద్దని సూచించారు. మండల కేంద్రంలోని 2500మంది లబ్ధిదారులను సర్వే చేయాల్సి ఉందని తెలిపారు. ఈ నెలాఖరులోగా సర్వే పూర్తి చేయాలన్నారు. అనంతరం మండల కేంద్రంలోని టస్సార్ కాలనీని సందర్శించి చేనేత కార్మికుల సమస్యలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. కార్మికులు తయారు చేసిన పట్టు వస్త్రాలను పరిశీలించారు. సెరికల్చర్ కార్యాలయంలో దసలి పట్టు గూళ్లను పరిశీలించారు. పట్టు పురుగుల పెంపకం, తయారీ విధానంపై ఆరా తీశారు.

అనంతరం దసలి పట్టు పురుగుల పెంపకందారులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. టస్సార్ పట్టు పెంపకంపై 200కుటుంబాలు జీవనోపాధి పొందుతున్నారని కలెక్టర్‌కు జిల్లా హార్టికల్చర్ అధికారి సంజీవ రావు, మండల సెరికల్చర్ అధికారి సమ్మయ్య వివరించారు. ఐటీడీఏ ద్వారా టస్సార్ గుడ్ల కొనుగోలుపై, సాగు ఖర్చుపై రాయితీ మంజూరు చేయాలని కలెక్టర్‌ను కోరారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి, డీఎల్‌పీవో వీరభద్రయ్య, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, డీటీ కృష్ణ, పీఏసీఎస్ చైర్మన్ చల్ల తిరుపతిరెడ్డి, జీపీ కార్యదర్శి కల్పన, మాజీ సర్పంచ్ కోట రాజబాబు, చేనేత కార్మికులు, రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.

పోషణ ట్రాకర్‌లో డేటాను నమోదు చేయాలి

భూపాలపల్లి రూరల్, డిసెంబర్ 18 : పోషణ ట్రాకర్‌లో డేటాను సక్రమంగా నమోదు చేయాలని జిల్లా సంక్షేమ అధికారి చిన్నయ్య అన్నారు. బుధవారం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధి సుభాష్‌కాలనీలోని సీడీపీవో కార్యాలయంలో జిల్లా సంక్షేమ అధికారి చిన్నయ్య ఆధ్వర్యంలో న్యూట్రిషన్ అండ్ హెల్త్ ట్రాకింగ్ సిస్టమ్, పోషణ, ఆరోగ్య సమాచార సేకరణపై పోషణ్ అభియాన్ బ్లాక్ కో ఆర్డినేటర్లు, సూపర్ వైజర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంక్షేమ అధికారి చిన్నయ్య న్యూట్రిషన్‌అండ్ హెల్త్ ట్రాకింగ్ సిస్టమ్, పోషణ్ ట్రాకర్ అమలుపై వివరించారు. భూపాలపల్లి, మహదేవపూర్ సీడీపీవోలు, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

విద్యాభివృద్ధిలో 'ఏటీసీ' సేవలు అభినందనీయం

గణపురం, డిసెంబర్ 18 : విద్యాభివృద్ధిలో అల్బెనీ తెలంగాణ కమ్యూనిటీ సేవలు అభినందనీయమని ఎంఈవో ఊరుగొండ ఉప్పలయ్య అన్నారు. అల్బెనీ తెలంగాణ కమ్యూనిటీ (ఏటీసీ) న్యూయార్క్ ఆధ్వర్యంలో మండలకేంద్రానికి చెందిన కీర్తిశేషులు గర్రెపెల్లి శివశంకర్ కుమారుడు ఎన్ ఆర్ఐ శశిధర్ నేతృత్వంలో సంస్థ ప్రతినిధులు గర్రెపెల్లి తిరుపతమ్మ, బలిదె వెంకటేశ్వర్లు దంపతులు బుధవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు రూ.50వేలతో స్పోర్ట్స్, మ్యాథమెటిక్స్ మెటీరియల్, సౌండ్ సిస్టమ్ అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం దేసు సతీశ్ కుమార్, ఎంపీపీఎస్ హెచ్ఎం దూలం కుమారస్వామి, జిల్లా సైన్స్ అధికారి బర్ల స్వామి, భూపాలపల్లి మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ రేపాక రాజేందర్, డైరెక్టర్ కట్కూరి శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ మోటపోతుల శివశంకర్‌గౌడ్, మాజీ కో ఆప్షన్ సభ్యుడు చోటేమియా, ఇమ్మడి వెంకటేశ్వర్లు, మామిండ్ల మల్లికార్జున్‌గౌడ్, దేసు ప్రదీప్, ఓరుగంటి కృష్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి గణిత ప్రతిభా పోటీలు

ములుగురూరల్, డిసెంబర్ 18 : ములుగు జిల్లా కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో జిల్లా స్థాయి గణిత ప్రతిభా పోటీలను తెలంగాణ గణిత ఫోరం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఏళ్ళ మధుసూదన్, చందా భద్రయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. విజేతలుగా నిలిచి రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులకు డీఈవో పాణిని ముఖ్యఅతిథిగా హాజరై ప్రశంసా పత్రాలను అందించారు. కార్యక్రమంలో డీసీఈబీ సెక్రటరీ ఇనుగాల సూర్యనారాయణ, టీఎంఎఫ్ రాష్ట్ర బాధ్యులు డాక్టర్ కందాల రామయ్య, సెక్టోరియల్ అధికారి సాంబయ్య, జిల్లా సైన్స్ అధికారి అప్పని జయదేవ్, ఏఎస్‌సీవో సైకం శ్రీనివాస్‌రెడ్డి, సైన్స్ ఫోరమ్ అధ్యక్షుడు శిరుప సతీశ్‌కుమార్, ఉపాధ్యాయులు, రాజేందర్, శిరుప వెంకటశ్రీనివాస్, సుతారి మురళీ ఉన్నారు.

చల్వాయి విద్యార్థి ప్రతిభ

గోవిందరావుపేట : ములుగులో జరిగిన గణిత ఒలింపియాడ్‌లో చల్వాయి జడ్పీహెచ్ఎస్ విద్యార్థి కారుణ్య ప్రతిభ కనబర్చి 3వ స్థానంలో నిలిచినట్లు హెచ్ఎం మల్లారెడ్డి తెలిపారు. విద్యార్థి కారుణ్యను ఇన్‌చార్జి హెచ్ఎం చంద్రారెడ్డి, ఉపాధ్యాయులు శ్యాంసుందర్‌రెడ్డి, రమాదేవి, శ్రీనివాస్‌రావు, వెంకటరమణమూర్తి, శంకరయ్య, సుధాకర్, సారయ్య, బాబు దొర, అన్నపూర్ణ, శ్రీదేవి, స్వాతి, అవంతిక అభినందించారు.

డ్రైనేజీ పనులను అడ్డుకున్న కాలనీ వాసులు

ములుగురూరల్, డిసెంబర్ 18 : ములుగు జిల్లా కేంద్రంలోని బండారుపల్లి క్రాస్ నుంచి కిలోమీటర్ వరకు చేపడుతున్న డ్రైనేజీ పనులను కృష్ణ కాలనీ వాసులు అడ్డుకున్నారు. డ్రైనేజీ నిర్మాణం వల్ల కాలనీలోని ఇండ్లలోకి కాలువ ద్వారా నీరు చేరి నీట మునిగే ప్రమాదం ఉందన్నారు. అధికారులు స్పందించి ఊరు చివరికి డ్రైనేజీ వాటర్ పోయే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కాలనీవాసులు సుధాకర్, మోహన్, నవీన్, రమేశ్, దయాకర్, నరేశ్, రాజిరెడ్డి, సంపత్, వేల్పూరి సత్యనారాయణ, కృష్ణ, కుమార్, మెకానిక్‌రాజ్, శ్రీరామ్, రవి, బాలు, రాజ్‌కుమార్, స్వామి ఉన్నారు.

అప్పయ్యకు ఘన వీడ్కోలు

ములుగురూరల్, డిసెంబర్ 18 : ములుగు జిల్లా వైద్య అధికారిగా పని చేసి బదిలీపై వెళ్లిన డాక్టర్ అల్లెం అప్పయ్యకు జిల్లా వైద్యఆరోగ్యశాఖ కార్యాలయ సమావేశ మందిరంలో ములుగు డీఎంహెచ్‌వో డాక్టర్ గోపాల్‌రావు ఆధ్వర్యంలో ఘనంగా వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ మేరకు అప్పయ్యను శాలువాలతో సత్కరించారు. గోపాల్‌రావు మాట్లాడుతూ ములుగు ప్రాంతానికి చెందిన అప్పయ్య ఇక్కడి ప్రజలకు ఎనిమిదేళ్లపాటు మెరుగైన వైద్య సేవలు అందించారని కొనియాడారు. కార్యక్రమంలో దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ జగదీశ్వర్, వైద్యులు పవన్‌కుమార్, చంద్రకాంత్, సిబ్బంది సంపత్, దుర్గారావు, పూర్ణ సంపత్‌రావు, గణేశ్, డీఈవో కిరణ్, సతీశ్, అనిల్, ఇతర వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

హస్తకళా డిజైన్‌పై కుమ్మరులకు అవగాహన

మహదేవపూర్, డిసెంబర్ 18 : మండల కేంద్రంలోని రైతు వేదికలో బుధవారం హస్తకళా శాఖ డిజైన్‌పై హస్తకళా శాఖ సెంట్రల్ అసిస్టెంట్ డైరెక్టర్ దివ్యారావు, డిజైనర్ రాజేశ్ మండలంలోని కుమ్మరి కులస్తులకు హస్తకళా డిజైన్‌లపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కుమ్మర సంఘం రాష్ట్ర నాయకులు సముద్రాల తిరుపతి, జిల్లా మాజీ అధ్యక్షుడు ఆశాడపు దేవేందర్, కాటారం సబ్ డివిజన్‌లోని మండలాల నాయకులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వాహనం ఢీ కొని ఒకరి మృతి

గణపురం, డిసెంబర్ 18 : మండలంలోని కర్కపల్లిలోని భూపాలపల్లి పరకాల మధ్య ప్రధాన రహదారిపై మంగళవారం అర్ధరాత్రి గుర్తుతెలియని వాహనం ఢీకొని ఒకరు అక్కడికక్కడే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. మృతుడు భూపాలపల్లిలోని బాంబులగడ్డకు చెందిన సమ్మయ్య అలియాస్ తుపాకీ రాముడుగా గుర్తించారు. పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అంబేద్కర్ ఆలోచనలే రాజ్యాధికారానికి దిక్సూచి

ఎమ్మెల్యే గండ్ర, ప్రొఫెసర్ కంచె ఐలయ్య, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే గండ్ర, ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

చిట్యాల, డిసెంబర్ 18 : భారతరాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ ఆలోచనలే రాజ్యాధికారానికి దిక్సూచి అని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, ప్రొఫెసర్ కంచె ఐలయ్య, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. చల్లగరిగే గ్రామంలోని బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహావిష్కరణకు బుధవారం ముఖ్యఅతిథులుగా వారు హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, అంబేద్కర్‌వాదులు వారికి ఘనస్వాగతం పలికారు. అనంతరం దూడపాక నరేశ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ దేశం లో అందరూ సమానమేనని సౌభ్రాతృత్వం కోసం పోరాడి ఎందరికో ఆదర్శంగా నిలిచిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని కోరారు. నిర్వాహకులను అభినందించారు. కార్యక్రమంలో సినీగేయ రచయిత, నంది అవార్డు గ్రహీత మిట్టపల్లి సురేందర్, ప్రొఫెసర్ గుమ్మడి అనురాధ, డాక్టర్ పసునూరి రవీందర్, చిట్యాల ఏఎంసీ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి, కొల్లూరి భరత్, రాజునాయక్, నలిగంటి శరత్, అంబేద్కర్‌వాదులు, రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

సివిల్ సప్లై హమాలీల ముందస్తు అరెస్టు

ములుగురూరల్/చిట్యాల, డిసెంబర్ 18 : ప్రభుత్వం లోడింగ్, అన్‌లోడింగ్ చార్జీలు పెంచాలని ఛలో హైదరాబాద్‌కు వెళ్తున్న సివిల్‌సప్లై హమాలీ కార్మికులను బుధవారం ఉదయం పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ ములుగు జిల్లా నాయకుడు ముత్యాల రాజు మాట్లాడుతూ అర్ధరాత్రి హమాలీ కార్మికులను అరెస్టు చేయడాన్ని ఖండిస్తున్నామని అన్నారు. ములుగులో అరెస్టు అయిన వారిలో మొలుగూరి రాంబాబు, రొంటాల రమేశ్, ఇనుముల భిక్షపతి, రఘు, ఓరుగంటి రవి, కుమార్, నరేశ్, సుమన్, భిక్షపతి పాల్గొన్నారు. చిట్యాల మండలంలో సివిల్ సప్లై హమాలీ యూనియన్ కూలీలను బుధవారం చిట్యాల పోలీసులు అరెస్టు చేశారు. సివిల్ సప్లై చిట్యాల హమాలీ సంఘం అధ్యక్షుడు సురేశ్, కుమార్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

సబ్ స్టేషన్ ఆపరేటర్ల అరెస్టు

మంగపేట/వెంకటాపూర్ : సబ్‌స్టేషన్ ఆపరేటర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రాజధానిలోని చలో ఇందిరా పార్కు ధర్నాకు వెళ్తున్న పలువురు విద్యుత్ సబ్‌స్టేషన్ ఆపరేటర్లను బుధవారం పోలీసులు అరెస్టు చేశారు. ఎలక్ట్రిసిటీ ఆపరేటర్లను అక్రమ అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని సీఐటీయూ ములుగు జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్, ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా నాయకుడు జయరాజు ఖండించారు. మంగపేటలో అరెస్టు అయిన వారిలో విజయ్, శ్రీధర్, అశోక్, రమేశ్, తిరుపతి, రాజు, శంకర్, స్వామిరావు ఉన్నారు. వెంకటాపూర్‌లో అరెస్టు అయిన వారిలో రఘుపతి, సుధాకర్, రాజు, సురేశ్, మధు, పవన్, రమేశ్, సాయిబాబు, గోవర్ధన్, సతీశ్ ఉన్నారు.

సీఎం కప్ పోటీల్లో గోల్డ్ మెడల్స్ కైవసం

ములుగురూరల్/ఏటూరునాగారం/కాటారం , డిసెంబర్ 18 : ములుగు సమీపంలోని జాకారంలో నిర్వహించిన జిల్లా స్థాయి సీఎం కప్ పోటీల్లో కబడ్డీ విభాగంలో తాడ్వాయి మండల విద్యార్థులు ప్రతిభ కనబర్చి గోల్డ్ మెడల్స్ సాధించి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. ఈ మేరకు బుధవారం డీవైఎస్‌వో తుల రవి, అథ్లెటిక్స్ ఇన్‌చార్జి యాలం ఆదినారాయణ, జిల్లా కార్యదర్శి వెంకటేశ్వర్‌రెడ్డి, ఎస్‌జీఎఫ్ఐ సెక్రటరీ బల్గూరి వేణు, పీఈటీల సంఘం ప్రెసిడెంట్ గుండెబోయిన మల్లయ్య, పీడీలు, పీఈటీలు విద్యార్థులను అభినందించారు. కాగా, బుధవారం కబడ్డీతోపాటు అథ్లెటిక్స్, హ్యాండ్ బాల్, బాక్సింగ్, జిమ్నాస్టిక్ జిల్లా స్థాయి పోటీలు ముగిశాయి. సబ్‌జూనియర్ జావెలిన్ త్రోలో ఏటూరునాగారం మండల కేంద్రానికి చెందిన క్రీడాకారుడు ఎం అర్జున్ గోల్డ్ మెడల్ సాధించినట్లు స్థానిక కోచ్ పర్వతాల కుమార స్వామి తెలిపారు. ఈ మేరకు జిల్లా క్రీడల అధికారి తుల రవి చేతుల మీదుగా మెడల్, ప్రశంసా పత్రం అందుకున్నారు. కాటారం గిరిజన సంక్షేమ గురుకుల కళాశాల(బాలికలు)విద్యార్థినిలు కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, చెస్, డిస్కస్‌త్రో, బేస్‌బాల్, రన్నింగ్, లాంగ్‌జంప్ విభాగాల్లో విజేతలుగా నిలిచి రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. విజేతలను ప్రిన్సిపాల్ నాగలక్ష్మి, వైస్ ప్రిన్సిపాళ్లు సరిత, కల్పన, పీడీ గౌతమి, పీఈటీ శ్రీవిద్య అభినందించారు.

పేదలకు విద్య, వైద్యం, ఇండ్లు ఇవ్వాలి

- డీఎస్పీ జిల్లా అధ్యక్షుడు కొత్తూరి రవీందర్
- భూపాలపల్లిలో ఆమరణ దీక్ష

ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న కొత్తూరి రవీందర్

కృష్ణ కాలనీ, డిసెంబర్ 18 : రాష్ట్రంలోని పేద ప్రజలందరికీ ఉచితంగా విద్య, వైద్యం ఇవ్వడంతోపాటు ఉండడానికి ఇండ్లు నిర్మించి ఇవ్వాలని ధర్మ సమాజ పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు కొత్తూరి రవీందర్ మహారాజ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. డీఎస్పీ వ్యవస్థాపక అధ్యక్షుడు విశారదన్ మహారాజ్ ఆదేశాల మేరకు ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్రంలో పై డిమాండ్ల పరిష్కరించాలని కలెక్టర్లకు, తహసీల్దార్లకు వినతిపత్రాలు అందించినప్పటికీ ఎలాంటి స్పందన లేకపోవడంతో జిల్లా కేంద్రంలోని అంబేద్కర్‌సెంటర్‌లో రవీందర్ బుధవారం ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ తాము కోరిన ఐదు డిమాండ్లను నెరవేర్చేంత వరకు తన ఆమరణ నిరాహార దీక్ష విరమించనని శపథం చేశారు. కార్యక్రమంలో బీసీ నాయకులు భీమనాథుని సత్యనారాయణ, ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షుడు కేతిరి రమేశ్, అంగిడి ఓదెలు, లంబాడి హక్కుల పోరాట సమితి నాయకులు లావుడ్యా మధుకర్‌నాయక్,ఎస్సీ, ఎస్టీ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ ఆశాడపు రంగయ్య, చీఫ్ ఆర్గనైజ్ సెక్రటరీ కనకం మల్లయ్య, డీఎస్పీ జిల్లా ప్రధాన కార్యదర్శి కండె రవి, జిల్లా ఉపాధ్యక్షుడు చిట్యాల శ్రీనివాస్, చిట్యాల మండల నాయకులు పుల్ల అశోక్, కాటారం మండల అధ్యక్షుడు కోరాల్ల శ్యామ్, ఘనపూర్ మండల కన్వీనర్ స్వామినాథన్, మొగుళ్లపల్లి మండల నాయకులు దూడపాక శ్రీకృష్ణ, వివిధ మండల నాయకులు దూడపాక రాజు, వడ్డేపల్లి శ్రీనివాస్, పంగ మహేశ్, చిర్ర శ్రీకాంత్, మంతెన రవీందర్, కొరాళ్ల శ్రీకాంత్, చిట్యాల సాయి, నేరెళ్ల రమేశ్, రత్న రమేశ్ పాల్గొన్నారు.

రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక పాలన

- బేడీలతో వైద్యం చేయించుకుంటున్న రైతులు
- లంబాడీలు మంత్రి పదవికి అర్హులు కాదా..?
- సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షుడు అంగోత్ రాంబాబు నాయక్
- భూపాలపల్లికి చేరిన ప్రజా రగ్ జోల్ యాత్ర

ప్రజా రగ్ జోల్ యాత్రకు స్వాగతం పలుకుతున్న నాయకులు

కృష్ణ కాలనీ, డిసెంబర్ 18 : కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో రాష్ట్రంలో ప్రజావ్యతిరేక పాలన కొనసాగుతున్నదని సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షుడు అంగోత్ రాంబాబునాయక్ అన్నారు. సేవాలాల్ సేన ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న ప్రజా రగ్ జోల్ యాత్ర బుధవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద